నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

గురువారం 9 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 9, 2023 | NAGARKURNOOL | పేజీలు : 12 PAGES





అచ్చంపేటలో నామినేషన్ దాఖలు చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులై..

- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన 120 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

8



బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలతో కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

## మరోసారి ఆదరించండి

- కొల్లాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

8

### ఊపందుకున్న

# నామినేషన్ల ఘట్టం

వివరాలు 8లో..

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానమైన నామినేషన్ల ఘట్టం ఊపందుకున్నది. 3న నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి మందకొడిగా సింగిల్ డిజిట్‌కే పరిమితమైన నామినేషన్లు బుధవారం జోరందుకున్నాయి. ఒక్కరోజే నాగర్‌కర్నూల్ జిల్లాలో 18 దాఖలయ్యాయి. వీరిలో ముగ్గురు బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యేలు దాఖలు చేశారు. అచ్చంపేటలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముందుగా జినుకుంటలో కనకాల మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ వేశారు. వట్టెం వెంకన్న ఆలయంలో నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డితో కలిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హైదరాబాద్‌లోని కనకదుర్గమ్మ, మైసిగండి మైసమ్మ తల్లికి పూజలు చేశారు. కల్వకుర్తిలో అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం నామినేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. అలాగే నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ తరపున మర్రి జమున కూడా నామినేషన్ వేశారు. ఇప్పటికే కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తరపున నామినేషన్లు దాఖలయ్యాయి.

- నెట్‌వర్క్, నాగర్‌కర్నూల్ నమస్తే తెలంగాణ నవంబర్ 8

- నాగర్‌కర్నూల్ జిల్లాలో 18 దాఖలు
- ఆరో రోజు బీఆర్ఎస్ నుంచి నామినేషన్లు
- నాగర్‌కర్నూల్‌లో మర్రి జనార్దన్‌రెడ్డి అచ్చంపేటలో గువ్వల, కల్వకుర్తిలో వేసిన జైపాల్
- ఒక సెట్ నామినేషన్ వేసిన మర్రి జమున
- బీరం తరపున ఇప్పటికే దాఖలు

## నామినేషన్ల జోరు

IV

- ఉమ్మడి జిల్లాలో ఆరో రోజు 43 దాఖలు




కల్వకుర్తిలో నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



నాగర్‌కర్నూల్‌లో నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# గులాబీ పాగా




**కాంగ్రెస్‌కు కలిసిరాని కందనూలు**

- 1994 నుంచి మొండి 'చేయి'
- మూడు దశాబ్దాలుగా వరుస ఓటములు
- నాడు నాగం, నేడు మర్రి హవా..
- ఈసారి బీఆర్ఎస్ పార్టీదే జోరు
- మెజారిటీ కోసమే మర్రి ప్రచారం

IV

కందనూలు గడ్డపై గులాబీ పాగా వేసింది. ప్రతి ఎన్నికల్లోనూ కారు జోరు కొనసాగుతున్నది. రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచిన బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందన్న రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి మాత్రం కందనూలు అందని ద్రాక్షగానే మిగిలింది. మూడు దశాబ్దాలుగా ఒక్కసారి కూడా గెలుపు అంచులకు రాలేకపోయింది. 1994 నుంచి ప్రజలు మొండి 'చేయి' చూపుతూ రావడంతో చేతి గుర్తుకు పరాభవం మాత్రమే మిగిలుతూ వచ్చింది. నాడు నాగం జనార్దన్‌రెడ్డి, నేడు మర్రి జనార్దన్‌రెడ్డి జోరుతో కాంగ్రెస్ కుదేలైంది. ఏ ఎన్నికలూ జరిగినా చేదు అనుభవాలనే చవిచూడడం పరిపాటిగా మారింది. రెండు సార్లు బీఆర్ఎస్ వరుసగా విజయం సాధించగా.. ఈసారి హ్యాట్రిక్‌పై కన్నేసింది.

- నాగర్‌కర్నూల్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)